KAKARAPARTI BHAVANARAYANA COLLEGE (AUTONOMOUS)

(Sponsored by S.K.P.V.V. Hindu High Schools' Committee)

Kothapeta,Vijayawada-1

A College with Potential for Excellence(CPE)

ISO:9001-2015 **NAAC"A" Grade** in Cycle3

# DEPARTMENT OF MBA

# GUEST LECTURE

# "PANEL DISCUSSION ON UNION BUDGET 2024"

## 01-02-2024

**PG DEPARTMENT OF BUSINESS ADMINISTRATION**
**(MBA)**

## "PANEL DISCUSSION ON UNION BUDGET 2024"

The MBA Department organized a panel discussion on the Union Budget 2024 for the MBA 2023-2025 batch on February 1, 2024. A total of 75 students attended the program, where Charted Accountants B.V. Linga Murthy, Gangadhar, and Amar Sudheer were present. The budget was live telecasted for the gathering, and key observations included emphasis on digital public infrastructure, GST reform, and strengthening of the financial sector to promote savings. Additionally, initiatives were announced for port connectivity and tourism infrastructure development on islands. The budget aimed at lower borrowings to increase credit availability for the private sector, with a target of resolving 58% of fiscal disputes below 4.5% by 2025-26. Notably, a fifty-year interest-free loan was allocated for capital expenditure, totaling 1.3 lakh crores.

# Discussion Photos







GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
Opposite Sinivas Mahal theatre, KBN college road, 520001, Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.523577°
Long 80.612807°
01/02/24 01:03 PM GMT +05:30


GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
Opposite Sinivas Mahal theatre, KBN college road, 520001, Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.523577°
Long 80.612807°
01/02/24 01:03 PM GMT +05:30


GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
Opposite Sinivas Mahal theatre, KBN college road, 520001, Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.523577°
Long 80.612807°
01/02/24 01:03 PM GMT +05:30

# PRESS COVERAGE

## బడ్జెట్ నామమాత్రమే

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ నామమాత్రంగానే ఉందని పలువురు ఛార్టర్డ్ అకౌంటెంట్లు సీహెచ్ అమర్‌సుధీర్, బీవీఎస్ లింగమూర్తి అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల యూజీ అండ్ పీజీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ బడ్జెట్ కేవలం కొద్ది మాసాలకు ప్రభుత్వం చేసే ఖర్చులకు సంబంధించిన ఆమోదానికి సాధారణంగా ఇలా బడ్జెట్ పెడతారన్నారు. ఎన్నికల నేపథ్యంలో చాలా మందికి అనేక ఆశలు ఉంటాయన్నారు. వాటిని మంత్రి తన ప్రసంగంలో పెద్దగా వివరించలేదన్నారు. మహిళలకు ముద్ర రుణాలు, యువతకు స్టార్టప్‌లు వంటి కొన్ని అంశాలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఆకర్షించే విధంగా పేదలు, యువత, రైతులు, మహిళలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు చేసినట్లు ప్రకటించినప్పటికీ వాటిని పూర్తి స్థాయిలో పరిశీలిస్తే అవి ఎంతవరకు ఫలితాలను ఇస్తాయో చూడాలన్నారు. మరొక ఆడిటర్ గుండా గంగాధర్ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యను అభ్యసించే విద్యార్థులు బడ్జెట్‌పై అవగాహన మంచి పట్టు ఉంటే చక్కటి విజయాలను సొంతం చేసుకోవచ్చని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీజీ డైరక్టర్ వెంకటేష్, విభాగాధిపతులు హేమంత్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఛార్టర్డ్ అకౌంటెంట్ అమర్‌సుధీర్, వేదికపై లింగమూర్తి, గంగాధర్

సాక్షి

## కేంద్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ నామమాత్రమే

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ నామమాత్రంగానే ఉందని పలువురు చార్టర్డ్ అకౌంటెట్లు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యుజీ, పీజీ కామర్స్ అండ్ మేనేజమెంట్ స్టడీస్ విభాగాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిటర్ సీహెచ్ అమరసుధీర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తుతం పెట్టిన బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ నామమాత్రమేనన్నారు. ఎన్నికల నేపథ్యంలో చాలా మందికి అనేక ఆశలు ఉంటాయన్నారు. వాటిని మంత్రి తన ప్రసంగంలో పెద్దగా వివరించలేదన్నారు. మరో ఆడిటర్ బీవీఎస్ లింగమూర్తి మాట్లాడుతూ ఎన్నికల్లో ఆకర్షించటానికి పేదలు, యువత, రైతులు, మహిళలు వర్గాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు చేసినట్లు మంత్రి ప్రకటించారన్నారు. వాటిని పూర్తిస్థాయిలో పరిశీలిస్తే అవి ఎంత వరకూ ఫలితాలని స్తాయో చెప్పవచ్చన్నారు. మరో ఆడిటర్ గుండా గంగాధర్ మాట్లాడుతూ బడ్జెట్‌పై అందరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రధానంగా మేనేజమెంట్ విద్యను అభ్యసించే విద్యార్థులు బడ్జెట్ తదితర అంశాలపై మంచి పట్టు ఉంటే చక్కని విజయాలను అందుకుంటారని చెప్పారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్, విభాగాధిపతులు హేమంత్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆడిటర్ అమరసుధీర్

02/02/2024 | Vijayawada(Vijayawada West) | Page : 3
Source : https://epaper.sakshi.com/

## ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా బడ్జెట్ లేదు

### కెబిఎన్‌లో చార్టర్డ్ అకౌంటెంట్ల సదస్సులో వక్తలు

**ప్రజాశక్తి–వన్‌టౌన్:** పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్ నామమాత్రంగానే ఉందని పలువురు చార్టర్ట్ అకౌంటెంట్లు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యుజీ, పీజీ కామర్స్ అండ్ మేనేజమెంట్ స్టడీస్ విభాగాల సయుక్త ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ అమరసుధీర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తుతం పెట్టిన బడ్జెట్ ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్ మాత్రమేనన్నారు. కేవలం కొద్ది మాసాలకు ప్రభుత్వం చేసే ఖర్చులకు సంబంధించిన ఆమోదానికి సాధారణంగా ఈ విధమైన బడ్జెట్‌ను పెడతారన్నారు. అయితే ఎన్నికల నేపథ్యంలో చాలా మందికి అనేక ఆశలు ఉంటాయన్నారు. వాటిని మంత్రి తన ప్రసంగంలో పెద్దగా వివరించలేదన్నారు. చాలా వరకూ గడిచిన పాలనలో తమ ప్రభుత్వం చేసిన అభివద్ధి అంశాలను మంత్రి వివరించే ప్రయత్నం చేశారన్నారు. అదేవిధంగా గత ఏడాది ప్రకటించిన ఏడు లక్షల ఆదాయ పరిమితిని ఇప్పుడూ ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ బీవీఎస్ లింగమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, హేమంత్, రవికుమార్ పాల్గొన్నారు.

## నామమాత్రపు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

### ● చార్టర్డ్ అకౌంటెంట్ సీహెచ్ అమర సుధీర్

**వన్‌టౌన్, ఫిబ్రవరి 1:** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నామమాత్రపు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని చార్టర్డ్ అకౌంటెంట్ సీహెచ్ అమర సుధీర్ అన్నారు. బడ్జెట్ సందర్భంగా కేబీఎన్ కాలేజీ యూజీ, పీజీ కామర్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అంటే కేవలం కొద్ది కాలానికి మాత్రమే వర్తించేదని తెలిపారు. ప్రభుత్వం చేసే వ్యయాలను ఆమోదించేందుకు బడ్జెట్‌లో ప్రవేశపెడతారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ నామమాత్రంగానే ఉందన్నారు. మరో ఆడిటర్ బీవీఎస్ లింగమూర్తి మాట్లాడుతూ, ఎన్నికల తరువాత వచ్చే కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతుందన్నారు. మరో ఆడిటర్ గుండా గంగాధర్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు కోసం బడ్జెట్ అవసరమన్నారు. విద్యార్థులు బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీజీ డైరెక్టర్ ఎస్ వెంకటేష్, విభాగాధిపతులు హేమంత్, రవికుమార్ పాల్గొన్నారు.